528) మధ్యమావతి

ప|| అతని మన్ననే చూచే వప్పుడె నీవు । యితవై మీ యిద్ధరిలో యెంత సమ్మతములో ||

చ|| చెలువుని మోము చూచి సెలవుల బొరనవ్వి । చెలితో మాటలాడేవు చెల్లబో నీవు ।
అలవోక బవళించి యాకు మడి చిచ్చేవు । అలవెఱగవు పతినౌనే నీవు ||

చ|| కాటుక దీరుచుకొంటా ఘనునితో బలికేవు । నేటివలెనుండునటె నేరవు నీవు ।
నీటున నొయ్యారి బాగై నిలుచుండి మొక్కేవు । వోటలేదు దొరచిత్తా లోకరీతి నుండునా ||

చ|| తొడమీద దొడవేసి దొరతనమే చూపేవు । నడుమ శ్రీవేంకటేశునంటున నీవు ।
జడికొని దోమతెరచాటున గూడి మాకు । నడియాలాలు చూపేవు అంతలో నీవు ||